సంపుటి :02 సంచిక :252 పేజీలు :04
వెల ₹5
# అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people
ఆదివారం 14, డిసెంబర్ 2025



## లాటరీతో దక్కిన అదృష్టం

- సర్పంచ్‌గా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు
- చీపురుదుబ్బతండాలో అరుదైన ఘటన

02

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సీపీ

04









# ఓటెత్తిన పల్లె!

## ఓటు వేసి చైతన్యాన్ని చాటిన ఉమ్మడి జిల్లా ఓటర్లు

- లోపలి పేజీల్లో..

- రెండో విడత పంచాయతీ పోరు ప్రశాంతం
- ఉదయం 7 గంటలకు పోలింగ్ షురూ
- మధ్యాహ్నం ఒంటిగంటలోపు క్యూలైన్‌లో ఉన్నవారికి ఓటేసే ఛాన్స్
- వరంగల్ జిల్లాలో అత్యధికంగా 88.11% పోలింగ్ నమోదు
- 2 గంటల నుంచి మొదలైన కౌంటింగ్

ఉమ్మ డి వరంగల్ జిల్లాలో ఆదివారం రెండో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఆరు జిల్లాలకు చెందిన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దివ్యాంగులు, వయస్సు మళ్లిన వారు కూడా ఓటు వేసి తమ చైతన్యాన్ని చాటుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభ మైంది. మధ్యాహ్నం ఒంటిగంటలోపు పోలింగ్ కేంద్రంలో ఉన్నవారికి అధికారులు ఓటు వేసే హక్కు కల్పించారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత అన్ని పంచాయతీల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది. ఆరు జిల్లాల్లో కలిపి సగటున 85 శాతం పైగా పోలింగ్ నమోదు కావడం విశేషం. అత్యధి కంగా వరంగల్ జిల్లాలో 88.11% పోలింగ్ నమోదైంది. మిగతా జిల్లాల కంటే జనగామ జిల్లాలో కొంచెం తక్కువగా 82.69% పోలింగ్ నమోదైంది.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

**జిల్లాల వారీగా ఓటింగ్ శాతం**

| జిల్లా | ఓటింగ్ శాతం |
|---|---|
| వరంగల్ | 88.11 |
| హనుమకొండ | 87.25 |
| భూపాలపల్లి | 85.25 |
| మహబూబాబాద్ | 85.05 |
| ములుగు | 82.93 |
| జనగామ | 82.69 |

**జిల్లాల వారీగా పోలైన ఓట్లు**

| జిల్లా | మొత్తం ఓటర్లు | ఓటేసిన వారు |
|---|---|---|
| వరంగల్ | 1,36,191 | 1,20,001 |
| హనుమకొండ | 1,25,735 | 1,09,703 |
| భూపాలపల్లి | 82,728 | 70,526 |
| మహబూబాబాద్ | 1,98,785 | 1,69,071 |
| ములుగు | 54,944 | 45,565 |
| జనగామ | 1,07,067 | 88,532 |

## అధికార పార్టీదే హవా

రెండో విడతలోనూ పై`చేయి`

రాత్రి 8 గంటల వరకు సుమారు 1570 స్థానాల్లో విజయం

- రెండో స్థానంలో బీఆర్ ఎస్.. 720కి పైగా స్థానాల్లో గెలుపు
- ఆ తర్వాతి స్థానాల్లో బీజేపీ.. ఇతరులు

రాష్ట్రంలో ఆదివారం జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల హవానే కొనసాగుతోంది. తొలి విడతలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్న ఆ పార్టీ మలి విడతలోనూ సత్తా చాటుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా 193 మండలాల పరిధిలోని 3,911 సర్పంచ్ స్థానాలు, 29,917 వార్డు స్థానాలకు పోలింగ్ జరుగగా, మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

04



# అధికార పార్టీదే హవా..




- రెండో విడతలోనూ పై`చేయి`
- రాత్రి 8 గంటల వరకు సుమారు 1570 స్థానాల్లో విజయం
- రెండో స్థానంలో బీఆర్ ఎస్.. 720కి పైగా స్థానాల్లో గెలుపు
- ఆ తర్వాతి స్థానాల్లో బీజేపీ.. ఇతరులు




అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి : రాష్ట్రంలో ఆదివారం జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల హవానే కొనసాగుతోంది. తొలి విడతలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్న ఆ పార్టీ మలి విడతలోనూ సత్తా చాటుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా 193 మండలాల పరిధిలోని 3,911 సర్పంచ్ స్థానాలు, 29,917 వార్డు స్థానాలకు పోలింగ్ జరుగగా, మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. రాత్రి 8 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ బలపర్చిన సర్పంచి అభ్యర్థులు వెయ్యికి పైగా సర్పంచ్ స్థానాల్లో విజయం సాధించారు. అలాగే బీఆర్ ఎస్ 400కి పైగా స్థానాల్లో గెలుపొందారు. అలాగే బీజేపీ సుమారు 100, ఇతరులు 300కి పైగా స్థానాల్లో విజయం సాధించారు.

## - చిట్టచివరి క్షణం వరకు ప్రలోభాలు

తెల్లారితే పోలింగ్ అనగా, శనివారం అర్ధరాత్రి వరకు సర్పంచ్ అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలోనే ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పోటాపోటీగా డబ్బు పంపిణీ జరిగింది. సర్పంచ్ అభ్యర్థులు ప్రతి చోట ఓటుకు తక్కువలో తక్కువగా రూ.వెయ్యి చొప్పున పంపిణీ చేశారు. కేవలం డబ్బు మాత్రమే కాకుండా చికెన్, మద్యం పంపిణీ చేశారు. కొన్నిచోట్ల కూల్‌డ్రింక్స్ కూడా పంపిణీ చేశారు. ఎక్కువ మంది ఓటర్లు ఉన్న ఇంటికైతే, ఆ కటుంబం ఏం కోరుకుంటే.. ఆ పని చేసి పెట్టారు. వలస వెళ్లిన వారిని అర్ధరాత్రి వరకు ఫాలోఅప్ చేసి స్వగ్రామాలకు రప్పించారు. సర్పంచ్ అభ్యర్థి ఓటుకు రూ.వెయ్యి చొప్పున పంపిణీ చేయగా, వార్డు అభ్యర్థులు రూ.500 వరకు పంపిణీ చేశారు. లక్కు చిక్కి ఒకవేళ ఉప సర్పంచ్ అయితే.. తమ పంట పండుతుందని భావించి డబ్బు పంపిణీకి తెరతీశారు.




# వరంగల్ జిల్లాలో 88.11శాతం ఓటింగ్

నర్సంపేట/వరంగల్ , అక్షర దర్బార్ @రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా వరంగల్ జిల్లాలో నిర్వహించిన ఎన్నికలు దుగ్గొండి, నల్లబెల్లి, సంగెం,గీసుకొండ మండలాల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 88.11శాతం ఓటింగ్ నమోదు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారి,వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. దుగ్గొండి మండలం 89.88 శాతం అత్యధికంగా పోలింగ్ నమోదు కాగా గీసుకొండ మండలం 85.83 శాతం ఓట్లతో జిల్లాలో తక్కువ శాతం పోలింగ్ అయ్యింది.సంగెం మండలంలో 89.44 శాతం ఓట్లు పోలింగ్ కాగా నల్లబెల్లి మండలంలో 86.36 శాతం ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లా పరిధిలో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో జిల్లాలోని రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో దుగ్గొండి, నల్లబెల్లి,సంగెం,గీసుకొండ మండలాల పరిదిలో 66467 పురుషులు,69722 మహిళలు ఇతరులు ఇద్దరు కాగా మొత్తం 136191ఓటర్లు ఉండగా అందులో 58688 మంది పురుషులు 61311 మహిళలు ఇతరులు ఇద్దరు మొత్తం 120001మంది ఓటర్లు వారి వారి ఓటు హక్కును వినియోగించుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.

## టేకుమట్ల మండలంలో..

1. టేకుమట్ల : మాట్ల శ్రీనివాస్. (బిఆర్ఎస్)
2. రామకృష్ణాపూర్(టి) : గునీగంటి రజని (కాంగ్రెస్)
3. అంకుషాపూర్ : కారుపాకల సునీత (బిఆర్ఎస్)
4. సోమన్ పల్లి : రామ ఉమ (బిఆర్ఎస్)
5. సుబ్బక్కపల్లి : బొడ్డు రాజేందర్ (బిజెపి)
6. ఆసిరెడ్డిపల్లి : జక్కుల కుమార్. ఇండిపెండెంట్
7. పంగిడిపల్లి : గంధం సారయ్య (కాంగ్రెస్)
8. వెలిశాల : బొడ్డు తిరుపతి (కాంగ్రెస్)
9. రామకృష్ణాపూర్ (వి) : నాంపల్లి వీరేశం (కాంగ్రెస్)
10. ద్వారక పేట : చలకాని కళావతి (ఇండిపెండెంట్)
11. బూర్ణ పల్లి : నేరెళ్ల రామకృష్ణ గౌడ్ (బిఆర్ఎస్)
12. వెంకట్రావుపల్లి(బి) : పెరుమాండ్ల చంద్రకళ (బిఆర్ఎస్)
13. గర్మిళ్లపల్లి : పచ్చిక దిలీప్ రెడ్డి (కాంగ్రెస్)
14. కలికోటపల్లి : పిట్టల భాగ్యలక్ష్మి (బీఆర్ఎస్)
15. రాఘవపూర్ : అంబాల కిరణ్ (కాంగ్రెస్)
16. రాఘవరెడ్డిపేట : వంగ మమత (కాంగ్రెస్)
17. పెద్దంపల్లి : వ్యాసన వేణి శ్రీలేఖ (కాంగ్రెస్)
18. మంద లోరిపల్లి : మారం రచన (కాంగ్రెస్)
19. దుబ్యాల.. సంగి అంజలి
20. వెల్లంపల్లి : కూర వెంకట రాజిరెడ్డి (కాంగ్రెస్)
21. గుమ్మడివెల్లి : నల్ల వెంకటరమణారెడ్డి (బిఆర్ఎస్)
22. కుందనపల్లి : పొన్నం సాంబయ్య (కాంగ్రెస్
23. బండపల్లి : మేకల లత (బిఆర్ఎస్)
24. ఏం పేడు : ఈసంపల్లి హారిక (కాంగ్రెస్)
25. ఆరేపల్లి : కుర్రే మల్లయ్య (కాంగ్రెస్)

## దుగ్గొండి మండలంలో..

అడవి రంగాపూర్ - బుర్రి రాంబాబు (కాంగ్రెస్)
బొబ్బరోనిపల్లి - శంకేసి కమలాకర్ (బీ ఆర్ ఎస్)
బందంపల్లి - పల్లం శ్రావణ్ కుమార్ (బీఆర్ఎస్)
బిక్కాజీపల్లి - బండారి రమేష్ (కాంగ్రెస్)
చలపర్తి - కోటగిరి భాస్కర్(కాంగ్రెస్)
చంద్రయపల్లి - ఆరెల్లి లలిత (బీ ఆర్ ఎస్)
చాపల బండ_అల్లాటి ప్రభు (కాంగ్రెస్)
దేశాయిపల్లి- ఉత్తరేణి భాగ్యలక్ష్మి(కాంగ్రెస్)
దుగ్గొండి _కామిశెట్టి ప్రశాంత్(బీఆర్ఎస్)
.గిర్నిబావి -పెండ్లి వెంకటేశ్వర్లు(కాంగ్రెస్)
గొల్లపల్లి - కట్కూరి కోమల వీరారెడ్డి (బీఆర్ఎస్)
గుడ్డెల్గులపల్లి - జంగిలి రాజు(కాంగ్రెస్)
.గుడిమహేశ్వరం - కూరతోట స్వప్న సురేష్(కాంగ్రెస్)
కేశవపురం - బాధరగాని రమ రమేష్(కాంగ్రెస్)
లక్ష్మిపురం - అలీమా చిరంజీవి(కాంగ్రెస్)
మధిర మందపెల్లి - పరుపాటి పద్మ(బి ఆర్ ఎస్)
మమ్మదాపురం - గోగుల శ్రీనివాసరెడ్డి (కాంగ్రెస్)
మల్లంపల్లి - బూర రాధిక (కాంగ్రెస్)
.మందపెల్లి - మారేడుగొండ శ్రీమాతా (స్వతంత్ర)

# భూపాలపల్లి జిల్లాలో సత్తా చాటిన కాంగ్రెస్

- పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో విజయం




అక్షరదర్బార్, వరంగల్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అధిక స్థానాల్లో విజయం సాధించారు. పలిమెల మండలం పలిమెలలో జవ్వాజి పుష్పాలత కాంగ్రెస్ తరపున ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. అదే మండలంలో పంకెన సర్పంచ్‌గా పాగే వైకుంఠ (కాంగ్రెస్), మోదేడు సర్పంచ్‌గా మేకల స్వరూప (కాంగ్రెస్) గెలుపొందారు. ముకునూర్ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన గడ్డం అనూష విజయం సాధించారు. లెంకలగడ్డ సర్పంచ్‌గా కాంగ్రెస్‌కు చెందిన కోయిల్కార్ మంజూల గెలుపొందగా, నీలంపల్లి సర్పంచ్‌గా కూడా కాంగ్రెస్ అభ్యర్థి పేర్ల రుక్మిణి (పీర్ల రుకునా) విజయం సాధించారు. సర్వాయిపేటలో లంగారి రాజు కాంగ్రెస్ తరపున గెలుపొందారు. అయితే, దమ్మూరు సర్పంచ్‌గా ఇండిపెండెంట్ అభ్యర్థి రైనేని రాజబాపు విజయం సాధించడం గమనార్హం.

## - వరంగల్ జిల్లా ఫలితాలు

వరంగల్ జిల్లాలోని దుగ్గొండి మండలంలో అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్ చెరో స్థానం దక్కించుకున్నాయి. దుగ్గొండి మండలం బొబ్బరోని పల్లి గ్రామ సర్పంచ్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి శంకిషా కమలాకర్ 36 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. శివా జీ నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నాగరాజు 92 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఇక సంగెం మండలం ముమ్మడి వరం సర్పంచ్‌గా కాంగ్రెస్ అభ్యర్థి నాళ్ళం విరాస్వామి గెలుపొందారు.

## - మహబూబాబాద్ జిల్లా ఫలితాలు

మహబూబాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్నారు. పెద్దవంగర మండలం పోచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్యాంసుందర్ రెడ్డి విజయం సాధించారు. నరసింహులపేట మండలం పెద్దనాగారం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా కాంగ్రెస్ అభ్యర్థి మందుల రఘు గెలిచారు. తొర్రూరు మండలం కిష్టాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా కాంగ్రెస్ అభ్యర్థి నకిరే కంటి మాధవి 54 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. పెద్ద వంగర మండలం ఎల్‌బి తండా గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధరావత్ పరమేష్ కూడా గెలుపొందారు. అయితే, తొర్రూరు మండలం భోజ్య తండా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోతు మౌనిక 17 ఓట్ల స్వల్ప మెజార్టీతో గెలుపొందారు.

మర్రిపల్లి - డ్యాగం సుజాత(కాంగ్రెస్)
.ముద్దునూరు - పసుల సునంద(కాంగ్రెస్)
మైసంపల్లి - వేముల ఇంద్రదేవ్(కాంగ్రెస్)
నాచినపల్లి _పెండ్యాల రాజు(బీ ఆర్ ఎస్)
నారాయణ తండ- అజ్మీరా నిర్మల- (ఏకగ్రీవం)
పీజీ తండా _లావుడియా చంద్రశేఖర్ (బి ఆర్ ఎస్)
పొనకల్ - బొమ్మగాని వెంకటేశ్వర్లు (బి ఆర్ ఎస్)
.రాజ్యా తండ - అజ్మీరా రజిత(కాంగ్రెస్)
రెబల్లె - జరుపుల భద్రయ్య (కాంగ్రెస్)
.రేఖంపల్లి - కొల్గురి సుజాత(కాంగ్రెస్)
శివాజీ నగర్ - సుకిన నాగరాజు(కాంగ్రెస్)
.స్వామిరావుపల్లి - తప్పెట్ల తప్పెట్ల చిరంజీవి (బి.ఆర్.ఎస్)
తిమ్మంపేట - మోడెం శ్రీలత మల్లేశం ( )
.తొగర్రాయి - రాస రమ(కాంగ్రెస్)
వెంకటాపూరం - పొగాకు శోభారాణి (కాంగ్రెస్)



# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సీపీ

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం జరిగిన గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికలకు సంబంధించి పలు గ్రామపంచాయతీల్లోని పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ జనగామ జిల్లాలోని శామీర్ పేట, బచ్చన్నపేట, నర్మెట్ట, మచ్చుపహాడ్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లతో పాటు ఎన్నికలు జరుగుతున్న తీరుతెన్నులపై పోలీసు కమిషనర్ అధికారులతో క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్, ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై కమిషనర్ అధికారులకు పలు సూచన సలహాలు అందజేశారు. సీపీ వెంట డీసీపీ కుమార్, రాజమహేంద్ర నాయక్, ఏసీపీలు చైతన్య, నర్సయ్య, రమణబాబుతో పాటు స్థానిక ఇన్ స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.








# ఓటెత్తిన పల్లె !

| జిల్లా | ఓటింగ్ శాతం |
|---|---|
| వరంగల్ | 88.11 |
| హనుమకొండ | 87.25 |
| భూపాలపల్లి | 85.25 |
| మహబూబాబాద్ | 85.05 |
| ములుగు | 82.93 |
| జనగామ | 82.69 |

- ఓటు వేసి చైతన్యాన్ని చాటిన ఉమ్మడి జిల్లా ఓటర్లు
- రెండో విడత పంచాయతీ పోరు ప్రశాంతం
- ఉదయం 7 గంటలకు పోలింగ్ షురూ
- మధ్యాహ్నం ఒంటిగంటలోపు క్యూలైన్ లో ఉన్నవారికి ఓటేసే ఛాన్స్
- వరంగల్ జిల్లాలో అత్యధికంగా 88.11%పోలింగ్ నమోదు
- 2 గంటల నుంచి మొదలైన కౌంటింగ్

**అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి :**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆదివారం రెండో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఆరు జిల్లాలకు చెందిన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దివ్యాంగులు, వయస్సు మళ్లిన వారు కూడా ఓటు వేసి తమ చైతన్యాన్ని చాటుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమైంది. మధ్యాహ్నం ఒంటిగంట లోపు పోలింగ్ కేంద్రంలో ఉన్నవారికి అధికారులు ఓటు వేసే హక్కు కల్పించారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత అన్ని పంచాయతీల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది. ఆరు జిల్లాల్లో కలిపి సగటున 85 శాతం పైగా పోలింగ్ నమోదు కావడం విశేషం. అత్యధికంగా వరంగల్ జిల్లాలో 88.11% పోలింగ్ నమోదైంది. మిగతా జిల్లాల కంటే జనగామ జిల్లాలో కొంచెం తక్కువగా 82.69% పోలింగ్ నమోదైంది.

**- వరంగల్ జిల్లాలో**

వరంగల్ జిల్లాలో మొత్తం ఓటర్లు 1,36,191 మంది ఉండగా, వీరిలో 1,20,001 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో మొత్తం పోలింగ్ శాతం 88.11శాతం నమోదైంది. మండలాల వారీగా చూస్తే దుగ్గొండి మండలంలో 89.88%, గీసుగొండ మండలంలో 85.83%, నల్లబెల్లి మండలంలో 86.36%, సంగెం మండలంలో 89.44% పోలింగ్ నమోదైంది.

**- హనుమకొండ జిల్లాలో**

హనుమకొండ జిల్లాలో మొత్తం ఓటర్లు 1,25,735 మంది ఉండగా, వీరిలో 1,09,703 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో పోలింగ్ శాతం 87.25%గా నమోదైంది.



మండలాల వారీగా చూస్తే ధర్మసాగర్ మండలంలో 85.85%, హసన్‌పర్తి మండలంలో 87.90%, ఐనవోలు మండలంలో 88.61%, వేలూర్ మండలంలో 86.97%, పరకాల మండలంలో 86.90% పోలింగ్ నమోదైంది.

**- మహబూబాబాద్ జిల్లాలో**

మహబూబాబాద్ జిల్లాలో ఓటర్ల సంఖ్య 1,98,785 మంది. వీరిలో 1,69,071 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లాలో పోలింగ్ శాతం 85.05%గా నమోదైంది. మండలాల వారీగా చూస్తే.. బయ్యారం మండలంలో 79.77%, చిన్న గూడూరు మండలంలో 87.21%, దంతాలపల్లి మండలంలో 88.77%, గార్ల మండలంలో 83.77%, నర్సింహులపేట మండలంలో 88.41%, పెద్దవంగర మండలంలో 86.94%, తొర్రూరు మండలంలో 84.81% పోలింగ్ నమోదైంది.

**- ములుగు జిల్లాలో**

ములుగు జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 54,944. వీరిలో 45,565 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లాలో పోలింగ్ శాతం 82.93%గా నమోదైంది. మండలాల వారీగా చూస్తే మల్లంపల్లి మండలంలో 85.13%, ములుగు మండలంలో 80.50%, వెంకటాపురం మండలంలో 84.02% పోలింగ్ నమోదైంది.

**- భూపాలపల్లి జిల్లాలో**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 82,728. వీరిలో 70,526 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లాలో పోలింగ్ శాతం 85.25%గా నమోదైంది. మండలాల వారీగా చూస్తే భూపాలపల్లి మండలంలో 83.24%, చిట్యాల మండలంలో 84.55%, పలిమెల మండలంలో 86.38%, టేకుమట్ల మండలంలో 88.72% పోలింగ్ నమోదైంది.

**- జనగామ జిల్లా**

జనగామ జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 1,07,067. వీరిలో 88,532 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లాలో పోలింగ్ శాతం 82.69%గా నమోదైంది. మండలాల వారీగా చూస్తే బచ్చన్నపేట మండలంలో 70.13%, జనగామ మండలంలో 91.03%, నర్మెట్ట మండలంలో 88.87%, తరిగొప్పుల మండలంలో 88.14% పోలింగ్ నమోదైంది.

### జిల్లాల వారీగా పోలైన ఓట్లు

| జిల్లా | మొత్తం ఓటర్లు | ఓటేసిన వారు |
|---|---|---|
| వరంగల్ | 1,36,191 | 1,20,001 |
| హనుమకొండ | 1,25,735 | 1,09,703 |
| భూపాలపల్లి | 82,728 | 70,526 |
| మహబూబాబాద్ | 1,98,785 | 1,69,071 |
| ములుగు | 54,944 | 45,565 |
| జనగామ | 1,07,067 | 88,532 |





## చల్లాను కలిసిన వెంకటేశ్వర్లపల్లి నూతన పాలకవర్గం..

అక్షర దర్బార్, పరకాల: మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో నడికూడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామ సర్పంచిగా భారీ మెజారిటీతో గెలిచిన పెండ్యాల మహేందర్ రెడ్డి, వార్డు సభ్యులు మరియు గ్రామ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని హన్మకొండలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందచేసి తమ గెలుపుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మీ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని నూతన పాలకవర్గం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పెండ్యాల మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మందోటి రాజు,వార్డు సభ్యులు ఇందుజ, చికిల సునీత,గాజుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ లో చేరికల జోరు

**సొంత గూటికి నడికూడ మాజీ జెడ్పీటీసీ, మాజీ ఎంపీటీసీ**

అక్షర దర్బార్, పరకాల: నడికూడ మండలానికి చెందిన మాజీ జెడ్పీటీసీ కోడెపాక సుమలత కర్ణాకర్, మాజీ ఎంపీటీసీ కోడెపాక సమ్మయ్య బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, తెలంగాణ రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ తల్లిలాంటి పార్టీ అని, ప్రతి ఒక్కరినీ అక్కున చేర్చుకునే స్వభావం ఉన్న పార్టీగా పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. పార్టీలో చేరిన నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న విరక్తితో ఇప్పటికే భారీగా బీఆర్ఎస్‌లో చేరికలు జరుగుతున్నాయని, స్థానిక ఎన్నికలు పూర్తయ్యాక మరింత మంది కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు.



# నాణ్యమైన ఉత్పత్తులే నాగార్జున డైరీ లక్ష్యం

అక్షర దర్బార్, పరకాల: పరకాల మున్సిపాలిటీ కేంద్రానికి సమీపంలోని రాజిపేటలో నాగార్జున డైరీ మిల్క్ పార్లర్‌ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున డైరీ డివిజన్ సేల్స్ మేనేజర్ శివకుమార్, మాదారం పీఏసీఎస్ ఛైర్మన్ నల్లెల లింగమూర్తి చేతుల మీదుగా నూతన పార్లర్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పాలు, పాల పదార్థాలను అందించడమే లక్ష్యంగా పట్టణాలు, గ్రామాల్లో డైరీ పార్లర్లను విస్తరిస్తున్నామని తెలిపారు. పుల్లూరి ప్రభాకర్ రావు నేతృత్వంలో 2006లో ప్రారంభమైన నాగార్జున డైరీ, ప్రస్తుతం పాడి రంగ అభివృద్ధికి, ముఖ్యంగా యువత ఉపాధి అవకాశాల కల్పనకు ఎంతో దోహదపడుతోందన్నారు. పాడి రంగాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో డెయిరీ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గత 20 ఏళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులను వినియోగదారులకు అందిస్తున్నామని పేర్కొంది. కార్యక్రమంలో రాజిపేట పార్లర్ నిర్వాహకుడు భిక్షపతి, ఏఎస్ఎం వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# శక్తి మిల్క్ పార్లర్ ను ప్రారంభించిన నాగుర్ల

అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణ కేంద్రంలో బస్టాండ్ ఎదురుగా శక్తి పార్లర్ ను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రస్థాయి నాయకులు, రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. శక్తి డైరీ ఏజెంట్  తీసుకొని పార్లర్ ప్రారంభిస్తున్న  నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా డైరీ ఏరియా మేనేజర్ సురేష్ మాట్లాడుతూ పరకాల పట్టణ కేంద్రంలో శక్తి మిల్క్ పార్లర్ ను ప్రారంభించడం జరిగిందని, పరకాల చుట్టు పక్కల గ్రామాలకు నాణ్యమైన శక్తి పాలు మరియు పాల ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఇలాంటి పార్లర్ లతో డైరీ విస్తృత పరచడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మెన్ గందె వెంకటేశ్వర్లు, వరికెల కిషన్ రావు, బాదర్ గాని రాకేష్ , డైరీ సిబ్బంది అశోక్, సాగర్, ఓదెలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా రెండో విడత




- రెండో విడత ఫలితాలు వెల్లడి
- కాంగ్రెస్ -6, బీఆర్ఎస్- 4 చోట్ల గెలుపు
- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ స్నేహ శబరిష్

అక్షర దర్బార్, పరకాల: రెండో విడత స్థానిక సర్పంచ్ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఈ విడతలో మొత్తం 10 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగగా, కాంగ్రె స్ పార్టీ 6,చోట్ల, బీఆర్ఎస్ 4 చోట్ల గెలుపొందాయి.

## ఎన్నికల సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం..

పరకాల మండలం నాగారం గ్రామంలో ఓట్ల లెక్కింపుకు అవసరమైన ట్రేలు సక్రమంగా సమకూర్చుకోలేదని కలెక్టర్ ఎన్నికల సిబ్బందిపై మండిపడ్డారు. ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. అనంతరం వేల్లంపల్లిలో పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరిష్ అధికారులకు పలు సూచనలు చేశారు.

## నాగారంలో ఉద్రిక్తత..

నాగారం గ్రామంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలింగ్ బూత్ ప్రాంగణంలో కాంగ్రెస్ నాయకుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు మధుసూదన్‌రెడ్డి మధ్య మాటల తూటాలు పేలాయి. సమాచారం అందుకున్న సీఐ క్రాంతికుమార్ వెంటనే జోక్యం చేసుకొని ఇరువురిని అక్కడి నుంచి పంపించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.






బొచ్చు రమేష్
పైడిపల్లి (కాంగ్రెస్)



పల్లెబోయిన గీతారాణి
లక్ష్మీపురం (బీఆర్ఎస్)



ఏడుకొండ రమాదేవి
నాగారం (బీఆర్ఎస్)



శాతరాశి సనత్ కుమార్ పటేల్
అలియాబాద్ (బీఆర్ఎస్)



కాసగాని సంపత్ కుమార్
హైబోత్ పల్లి (బీఆర్ఎస్)



దుగ్యాల రాజేశ్వరరావు
వెంకటాపూర్ (కాంగ్రెస్)



చిర్ర అనిత
కామారెడ్డిపల్లి (కాంగ్రెస్)



మచ్చ మహేందర్
వెల్లంపల్లి (కాంగ్రెస్)



దొమ్మటి కవిత
మల్లక్క పేట (కాంగ్రెస్)




పెంతల మధుకర్
పోచారం (కాంగ్రెస్)

# గ్రామానికి సేవకుడిగా ఉంటా..

- నా విజయం అలియాబాద్ గ్రామానికి అంకితం
- సర్పంచ్ శాతరాశి సనత్ కుమార్ పటేల్



అక్షర దర్బార్, పరకాల:  గ్రామ నాయకుడిగా కాదు, గ్రామ సేవకుడిగా పనిచేస్తానని బీఆర్ఎస్ మద్దతుతో అలియాబాద్ గ్రామ సర్పంచ్‌గా విజయం సాధించిన శాతరాశి సనత్‌కుమార్ పటేల్ తెలిపారు. తన విజయం అలియాబాద్ గ్రామానికే అంకితమని పేర్కొంటూ, తన గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. తన విజయానికి సహకరించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# లాటరీతో దక్కిన అదృష్టం

- సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు
- చీపురుదుబ్బ తండాలో అరుదైన ఘటన

అక్షరదర్బార్, మెదక్: మెదక్ జిల్లాలోని చీపురుదుబ్బతండాలో ఆదివారం ఉత్కంఠభరితంగా సాగిన రెండో విడత  పంచాయతీ ఎన్నికల ఓటింగ్ లెక్కింపు ప్రక్రియలో అరుదైన ఘటన చోటుచేసుకుంది. గ్రామంలో ఇద్దరు సర్పంచ్ అభ్యర్థుల ఓట్ల సంఖ్య సమానం కావడంతో ఎన్నికల అధికారులు డ్రా తీయాల్సి వచ్చింది. డ్రా తీయగా కాంగ్రెస్ పార్టీ మద్దతుదారు కేతావత్ సునీత సేరు వచ్చింది. ఆమె ఎన్నికల్లో గెలిచినట్లు అధికారులు ప్రకటించారు. గ్రామంలో మొత్తం ఓట్లు 377 ఓట్లు ఉండగా, 367 ఓట్లు పోలయ్యాయి. అభ్యర్థులు కేతావత్ సునీత (కాంగ్రెస్ మద్దతు), బీమిలి (బీఆర్ఎస్)కి సమానంగా 182 చొప్పున ఓట్లు లభించాయి. రిటర్నింగ్ అధికారి వెంకటయ్య చట్ట ప్రకారం లాటరీ (డ్రా) తీశారు. డ్రాలో కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసిన కేతావత్ సునీతకు విజయం దక్కింది.

# బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి

## ఖానాపురం మండలంలో బీజేపీ అభ్యర్థుల గెలుపుకోసం ప్రచారం

అక్షర దర్బార్, ఖానాపూర్ : గ్రామ సర్పంచ్ గా బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో గ్రామాలు అభివృద్ధి బాటలో ముందుకు సాగుతాయని వరంగల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి అన్నారు. ఆదివారం ఖానాపురం మండలంలోని వివిధ గ్రామాల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకోసం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలను ఓటు వేయాలని కోరారు. ఖానాపురం గ్రామంలో బీజేపీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి రొడ్డ శ్రీకాంత్‌కు బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం మండల ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.












# ఓటెత్తిన పల్లెజనం

రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం జరిగిన పోలింగ్ కు పల్లెజనం పోటెత్తారు. ఉదయం నుంచే భారులుదీరి ఓటేసేందుకు ముందుకు వచ్చారు. ముఖ్యంగా యువత తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహంగా తరలివచ్చారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు పలుచోట్ల ఓటర్లలో చైతన్యం తీసుకువచ్చేందుకు ఎన్నికల అధికారులు వినూత్న ఏర్పాట్లు చేశారు.

- అక్షర దర్బార్, నెట్ వర్క్















# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915